సంపుటి : 18
సంచిక : 126
Vol : 18
Issue : 126
RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్





# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044
వరంగల్, ఆదివారం 12 జూలై 2026
Warangal, Sunday 12 July 2026
పేజీలు : 08
వెల రూ : 4-00
Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859




## వియత్నాంలో విషాదం

- ఆ దేశంలో భారతీయ టూరిస్ట్‌ల బోటు బోల్తా..
- తెలుగు పర్యాటకులు సహా 15 మంది మృతి?

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : విహార యాత్ర కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు వారు అనుకోని ప్రమాదంలో చిక్కుకున్నారు. పడవపై ప్రయాణిస్తుండగా అది బోల్తాపడింది. ఈ ఘటనలో 15 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. వీరిలో ముగ్గురు ఏపీకి చెందిన టూరిస్ట్‌లను గుర్తించారు. అలాగే, తెలంగాణకు చెందిన వారు కూడా ఉన్నారని తెలుస్తోంది. ఈ ప్రమాదం వియత్నంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశం ఫు క్వాక్ ద్వీపం వద్ద సంభవించింది. ఈ ఘటనను అక్కడ భారత రాయబార కార్యాలయం ధ్రువీకరించింది.

ఈ ఘటనలో 15 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్టు స్థానిక మీడియా వెల్లడించింది. వీరిలో పలువురు తెలుగువారు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడపకు చెందిన శ్రీధర్, కాకినాడకు చెందిన యువకుడు,

(మిగతా 2లో...)



## తెలంగాణకు వరం



### గంటలో విజయవాడకు రెండు గంటల్లో చెన్నైకి..

- తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రెయిన్స్
- క్రెడిట్ అంతా ప్రధాని మోడీకే...
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఏడు బుల్లెట్ రైళ్లలో మూడు రూట్లు తెలంగాణకే దక్కాయి. ఇలా దక్కడం విశేషమని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక శ్రద్ధ వల్లే రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టులు వచ్చాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ దేశంలోనే ఒక పెద్ద బుల్లెట్ ట్రెయిన్ హబ్ గా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈ విప్లవాత్మక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయాలు ఊహించని విధంగా తగ్గిపోతాయన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరవాసులకు ఈ రైళ్లతో

(మిగతా 2లో...)

## పారిశ్రామిక రంగంలో మరో మైలురాయి



- హైదరాబాద్ శివారులో కొత్త ఎకనామిక్ కారిడార్
- తుక్కుగూడ ప్రాంతంలో ఏర్పాటు
- రూ.5,723 కోట్ల పెట్టుబడులు వచ్చే చాన్స్

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ పారిశ్రామిక రంగంలో మరో మైలురాయి ఆవిష్కృతం కాబోతోంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో.. ప్రతిష్టాత్మక భారత్ ఫ్యూచర్ సిటీకి కేవలం 20 కిలోమీటర్ల దూరంలో తుక్కుగూడ వద్ద సరికొత్త పారిశ్రామిక కారిడార్ శరవేగంగా సిద్ధమవుతోంది. హైదరాబాద్-శ్రీశైలం రహదారి మార్గంలో విస్తరించి ఉన్న హార్డ్‌వేర్ పార్క్-3లో పారిశ్రామిక నిర్మాణ పనులు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నూతన కారిడార్‌లో వైద్య విభాగాలు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, విభిన్న రకాల పరిశ్రమలు, అంతర్జాతీయ స్థాయి ఆతిథ్య రంగాల కార్యకలాపాలకు వేదిక కానుంది. ఈ నూతన పారిశ్రామిక కారిడార్‌లో దేశీయ, అంతర్జాతీయ స్థాయికి చెందిన ఎనిమిది ప్రముఖ సంస్థలు ఏకంగా రూ.5,723 కోట్ల భారీ పెట్టుబడులు పెడుతున్నాయని అధికార వర్గాల ద్వారా సమాచారం. ఈ పరిశ్రమలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా

(మిగతా 2లో...)

## బుస్..స్..స్

- మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో పిల్ల నాగులు...
- అప్రమత్తమై ప్రమాదాన్ని నివారించిన పోలీసులు
- సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఉదయం నాగుపాము పిల్లలు ప్రత్యక్షమవడంతో కొద్దిసేపు కలకలం నెలకొంది. స్టేషన్ ఆవరణలో ఒకటి తర్వాత ఒకటిగా మూడు నాగుపాము పిల్లలు కనిపించడంతో పోలీసు సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే వాటి జోలికి వెళ్లకుండా 'ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్' సంస్థకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్నేక్ రెస్క్యూ బృందం కొద్దిసేపటికే పోలీస్ స్టేషన్‌కు చేరుకుని జాగ్రత్తగా గాలింపు చేపట్టింది. స్టేషన్ ఆవరణలో సంచరిస్తున్న మూడు నాగుపాము పిల్లలను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సురక్షితంగా పట్టుకుంది.

(మిగతా 2లో...)

## కిరాతకుడు



- రంగారెడ్డి జిల్లాలో ఉన్మాది నరమేధం
- పోక్సో కేసు పెట్టి జైలుకు పంపించారని కక్ష
- తన భార్య, ఇద్దరు పిల్లలు సహా ఆరుగురి హత్య
- ఉలిక్కిపడిన దైవాలగూడ గ్రామం

### 2 గంటల వ్యవధిలో ఆరు హత్యలు...!

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలోని దైవాలగూడ గ్రామంలో శనివారం తెల్లవారుజామున ఘోరం చోటు చేసుకుంది. కక్షసాధింపు చర్యతో ఒక ఉన్మాది ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో పాటు తన భార్య ఇద్దరు పిల్లలను కూడా కిరాతకంగా చంపేశాడు. వివరాల్లోకి వెళితే.. గతంలో పక్కింటి బాలికను వేధించాడనే ఆరోపణలపై బాధితురాలు ఆమె తల్లి మే 16న రాజ్ కుమార్ అనే వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రాజ్ కుమార్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఇటీవలే బెయిల్‌పై జైలు నుండి బయటకు వచ్చిన రాజ్‌కుమార్.. తనపై కేసు పెట్టి జైలుకు పంపించారనే కక్షను మనసులో పెంచుకున్నాడు. ఆ కక్షే శనివారం

(మిగతా 2లో...)



## కోడి సవాల్!

- చికెన్ తినేందుకు జంకుతున్న సామాన్యులు
- గతంలో లేనివిధంగా భారీగా పెరిగిన ధరలు
- కోడిగుడ్ల ధరలు సైతం పైపైకి...
- భారీగా తగ్గిన చికెన్ అమ్మకాలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : నాన్ వెజ్ ప్రియులకు షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు భగ్గుమంటున్నాయి. చికెన్‌తో పాటు కోడి గుడ్ల ధరలు కూడా మండిపోతున్నాయి. రెండు వారాల క్రితం కిలో చికెన్ రూ.250 వద్ద పలకగా.. ఇప్పుడు ఏకంగా రూ.340కి చేరుకుంది. డిమాండ్‌కు తగ్గట్లు సరఫరా లేకపోవడంతో చికెన్ ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఇక చికెన్‌తో పాటు కోడి గుడ్ల ధరలు కూడా పెరిగాయి. ఒక్కో గుడ్డు ఇటీవల రూ.6 వరకు పలకగా.. ఇప్పుడు రూ.7 నుంచి 9 రూపాయల వరకు అమ్ముతున్నారు. ధరలు పెరగడంతో సామాన్యులకు ఇంటి ఖర్చు పెరుగుతోంది. పెరిగిన ధరలతో అమ్మకాలు కూడా తగ్గాయని చికెన్ దుకాణాదారులు చెబుతున్నారు. కేజీ చికెన్ తీసుకునేవారు అరకిలోతో సరిపెట్టుకుంటున్నారని అంటున్నారు. (మిగతా 2లో...)



## కొత్త రైల్వే ప్రాజెక్టు

- యాదగిరిగుట్ట-కాజీపేట మధ్య...
- ట్రైన్ ప్రయాణికులకు తీపి కబురు
- కేంద్ర రైల్వే శాఖ కీలక గెజిట్!

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలో అత్యంత కీలకమైన రైల్వే కనెక్టివిటీ ప్రాజెక్టుల విస్తరణ దిశగా కేంద్ర రైల్వే శాఖ మరో ముందడుగు వేసింది. యాదగిరిగుట్ట-కాజీపేట స్టేషన్ల మధ్య ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 3వ, 4వ రైల్వే లైన్ల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి, పర్యవేక్షించడానికి కేంద్ర ప్రభుత్వం కాంపిటెంట్ అథారిటీని నియమించింది. ఈ ప్రాజెక్టు జనగామ జిల్లా పరిధి గుండా వెళ్లనున్న నేపథ్యంలో.. జిల్లాలోని జనగామ, ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్లకు సంబంధించిన రెవెన్యూ డివిజనల్ అధికారులకు కాంపిటెంట్ అథారిటీలుగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

యాదగిరిగుట్ట నుంచి కాజీపేట మధ్య మొత్తం 77.96 కిలోమీటర్ల పొడవునా మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి రైల్వే శాఖ పరిపాలనాపరమైన ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగానే ఘట్‌కేసర్ నుంచి యాదగిరిగుట్ట మధ్య 32.45 కిలోమీటర్ల మేర నాలుగో రైల్వే లైన్ నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ రైల్వే ప్రాజెక్టు భూసేకరణ, అమలు, (మిగతా 2లో...)

పీపుల్స్‌డైరీ

వరంగల్

ఆదివారం, 12 జూలై 2026

సంపుటి : 18, సంచిక : 126



# బుస్..స్..స్

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం వాటిని ఒక బకెట్‌లో ఉంచి, జనావాసాలకు దూరంగా అనువైన ప్రాంతంలో విడిచిపెట్టేందుకు తరలించింది. రెస్క్యూ బృందం చేపట్టిన ఈ ఆపరేషన్‌ను అక్కడున్న పోలీసులు, సిబ్బంది ఆసక్తిగా వీక్షించారు.

ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని పోలీసులు తెలిపారు. నాగుపాము పిల్లలను ఎలాంటి హాని కలిగించకుండా సురక్షితంగా పట్టుకుని తరలించినట్లు వెల్లడించారు. రెస్క్యూ ప్రక్రియకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. స్నేక్ క్యాచర్లు ఎంతో చాకచక్యంగా పాములను పట్టుకున్న తీరును నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

మధురానగర్ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో బురద ప్రాంతం, పొదలు ఉండటంతో అక్కడి నుంచి ఈ నాగుపాము పిల్లలు స్టేషన్ ఆవరణలోకి ప్రవేశించి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. వర్షాకాలంలో ఇలాంటి ప్రాంతాల నుంచి పాములు జనావాసాల్లోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పాములు కనిపిస్తే వాటిని చంపేందుకు లేదా స్వయంగా పట్టుకునేందుకు ప్రయత్నించకుండా వెంటనే అటవీ శాఖ అధికారులకు లేదా శిక్షణ పొందిన స్నేక్ రెస్క్యూ బృందాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీంతో మనుషులతో పాటు పాముల ప్రాణాలను కూడా సురక్షితంగా కాపాడవచ్చని తెలిపారు.

# కిరాతకుడు...

(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారుజామున ఒక మారణ కాండకు దారితీసింది.

కనుపాపల్లాంటి చిన్న పిల్లలని కూడా చూడకుండా రాజ్‌కుమార్ తన ఉన్మాదాన్ని ప్రదర్శించాడు. ముందుగా పోక్సో కేసు పెట్టిన బాధిత బాలిక, ఆమె తల్లి లక్ష్మి, నానమ్మ రత్తమ్మను కత్తితో పొడిచి చంపేశాడు. దీంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అంతటితో ఆగని ఈ నరహంతకుడు.. తన ప్రతీకారానికి అడ్డువచ్చారనో లేదా సాక్ష్యాలు లేకుండా చేయాలనో భార్య సరితతో పాటు మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడిని కూడా అతి కిరాతకంగా పొడిచి చంపేశాడు.

హత్యలు చేసిన అనంతరం నిందితుడు తాపీగా ఈ విషయాన్ని తన తల్లి దండ్రులకు చెప్పాడు. వారు వెంటనే షాక్‌కు గురై పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సైబరాబాద్ సీపీ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతమ్‌లు ఉన్నతాధికారుల బృందంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ సాయంతో వివరాలు సేకరించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

కాగా, తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన దైవాలగూడ గ్రామాన్ని ఉలిక్కి పడేలా చేసింది. మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోవటంతో ఆయా కుంటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ఘోరానికి పాల్పడిన నిందితుడు రాజ్ కుమార్‌ను కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# వియత్నాంలో విషాదం...

(మొదటి పేజీ తరువాయి)



మచిలీపట్నానికి చెందిన జయశ్రీ అనే మహిళ ఈ ప్రమాదంలో చనిపోయారు. జయశ్రీ భర్త కిషోర్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఏపీకి చెందిన మరో నలుగురు గల్లంతయ్యారు. ప్రముఖ పర్యాటక ప్రాంతం 'ఫు క్వాక్' ద్వీపం సమీపంలోని హలాంగ్ బేలో ఈ దుర్ఘటన సంభవించింది. ప్రమాద సమయానికి బోటులో 70 మంది పర్యాటకులు, నలుగురు సిబ్బంది ఉన్నారని అధికారులు తెలిపారు. "ఒక అత్యంత బాధాకరమైన సంఘటనలో.. వియత్నాం ఫు క్వాక్ దీవి సమీపంలో కొద్ది గంటల కిందట భారతీయ పర్యాటకులు విహరిస్తున్న పడవ మునిగిపోయింది.. స్థానిక అధికారులు ప్రస్తుతం రెస్క్యూ, సహాయక చర్యలను చేపట్టారు.. ఈ ఘటనకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారం సేకరిస్తున్నాం" అని ఎంబసీ పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే వియత్నాం అధికారులు గాలింపు, సహాయక చర్యలను చేపట్టారు. ప్రమాదంలో 23 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు.

ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ భారత్ నుంచి తమ డీలర్లను ట్రిప్‌కు తీసుకెళ్లింది. మొత్తం 250 మంది వెళ్లగా.. వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 35, తెలంగాణకు చెందిన 40 మంది మొబైల్ డీలర్లు ఉన్నారు. ప్రముఖ పర్యటక ప్రాంతం ఫు క్వాక్ దీవి వద్ద మూడు పడవల్లో విహార యాత్ర చేపట్టారు. ఈ క్రమంలోనే స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో ఓ పడవ ప్రమాదవశాత్తూ బోల్తా పడింది. ప్రయాణం మొదలైన 100 మీటర్ల తర్వాతే ఈ ఘటన జరిగింది. హోన్ మే నుంచి అన థోయ్ పోర్టుకు బోటు వెళ్తుండగా ప్రతీకూల వాతావరణం కారణంగానే ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదం కారణంగా వియత్నంలో చిక్కుకున్న ఏపీ, తెలంగాణ టూరిస్ట్‌లు సహాయం కోసం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోడి సవాల్!



(మొదటి పేజీ తరువాయి)

తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు రూ.330 నుంచి రూ.340 వరకు పలుకుతున్నాయి. అయితే ప్రాంతాన్ని బట్టి చికెన్ రేట్లలో మార్పులు ఉంటాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా ధరలు ఉంటాయి. సుమారుగా కిలో చికెన్ రూ.340 వరకు తెలుగు రాష్ట్రాల్లో పలుకుతోంది. గతంలో స్కిన్ లెస్ చికెన్ రూ.250గా ఉండేది. కానీ రెండు వారాల్లో రూ.100 మేర పెరిగింది. సామాన్యులకు ఇది భారంగా చెప్పవచ్చు. ధరలు పెరగడంతో వారానికి రెండుసార్లు చికెన్ తినేవారు ఒక్కసారికి మాత్రమే పరిమితమవుతున్నారు. ఇక గుడ్ల ధరలు కూడా అమాంతంపెరిగాయి. గతంలో ఒక్కో గుడ్డు రూ.6కే లభించగా.. ఇప్పుడు రిటైల్ షాపుల్లో రూ.9 వరకు ఉంది. సామాన్యులకు ఎప్పుడూ అందుబాటులో ఉండే గుడ్ల ధరలు ఇప్పుడు పెరిగా షాకిచ్చాయి. దీంతో గుడ్లను కూడా తక్కువగా తీసుకుంటున్నారు.

ఆదివారం వచ్చిందంటే చాలు మాంసం ప్రియులకు నోట్లోకి ముక్క దిగాల్సిందే. ఆదివారం వస్తే చికెన్ తినాలంటేనే సామాన్యులు భయపడుతున్నారు. వారానికి ఒకసారి ఖచ్చితంగా చికెన్ తినేవారు ధరలను తట్టుకోలేక నెలకు ఒక్కసారికి మాత్రమే సరిపెట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ధరలు పెరగడం వల్ల చికెన్ అమ్మకాలు 30 శాతం మేర తగ్గిపోతున్నట్లు వ్యాపారస్తులు చెబుతున్నారు. కోళ్ల, గుడ్ల ఉత్పత్తి తగ్గడం, దాణా ఖర్చులు పెరగడం వల్లనే చికెన్ ధరలు పెరుగుతున్నట్లు కోళ్ల ఫామ్స్ నిర్వహకులు చెబుతున్నారు. మరో రెండు నెలల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని అంటున్నారు. అయితే ధరలు ఇలాగే కొనసాగితే తాము నష్టపోయే పరిస్థితి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. ఇక చికెన్, కోడి గుడ్ల ధరలు పెరగడంతో హోటల్, మెస్ యాజమానులు కూడా ధరలను పెంచుతున్నారు.

# పారిశ్రామిక రంగంలో మరో మైలురాయి...

(మొదటి పేజీ తరువాయి)

సుమారు 8,890 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలుస్తోంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకూ ఉన్న మార్గమధ్యంలో ఐటీ, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు కోసం గత రెండేళ్లుగా ల్యాండ్ బ్యాంకులను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ వేగం పుంజుకోవడంతో మహేశ్వరం, తుక్కుగూడ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బహుళజాతి సంస్థల ప్రతినిధులు నిరంతరం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు.

హార్డ్‌వేర్ పార్క్–3లో పరిశ్రమలు స్థాపించేందుకు గత కొన్ని నెలలుగా ఏరోస్పేస్, హెవీ ఇంజినీరింగ్, గ్లోబల్ కళ్లద్దాల తయారీ సంస్థల వంటి జాతీయ, అంతర్జాతీయ దిగ్గజాలు టీజీఐఐసీ అధికారులకు ప్రతిపాదనలు అందజేశాయి. విమానాశ్రయ కనెక్టివిటీ, శ్రీశైలం హైవే రవాణా పరంగా తమ పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని భావించిన కంపెనీలకు ప్రభుత్వం ఇక్కడ స్థలాలు కేటాయించింది. ఈ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే ఏరోస్పేస్ పార్కులు, రక్షణశాఖకు విడిభాగాలు సమకూర్చే కీలక రక్షణ రంగ సంస్థలు ఉన్నాయి. వీటికి తోడు ప్రపంచ ఐటీ దిగ్గజం అమెజాన్ సైతం తన కొత్త కార్యకలాపాలను ఇక్కడే ప్రారంభించడంతో మహేశ్వరం, తుక్కుగూడ ప్రాంతాలు అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక కారిడార్‌గా శరవేగంగా రూపుదిద్దుకుంటున్నాయి.

# చిరంజీవి అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం

**పీపుల్స్‌డైరీ–కరీంనగర్ :** ఇల్లంత కుంట మండలం రామోజీపేటలో శని వారం హృదయాన్ని కదిలించే సేవా కార్యక్రమం నిర్వహించారు. కమలాపూర్ మండలానికి చెందిన దివంగత చిరంజీవి అభిమాని కిరణ్ కుమార్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ప్రతి సంవత్సరం అందిస్తున్న రూ.20 వేల విద్యా సహాయాన్ని ఈ ఏడాది కూడా ఆయన భార్య స్వప్నకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంత రావు చేతుల మీదుగా అందజేశారు. దివంగత కిరణ్ కుమార్‌కు ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారి విద్యాభ్యాసానికి చేయూతగా ప్రతి ఏడాది ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు బసవరాజ్ శ్రీనివాస్ తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం సమాజం బాధ్యత అని ఈ సందర్భంగా వి. హనుమంతరావు పేర్కొన్నారు. బసవరాజు శ్రీనివాస్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, నాయకులు జనగామ నాగరాజు, అరుణ్ తేజ చారి, మిడిదొడ్డి కపిల్ మాధవ్, గాలిపెల్లి కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి కురుమ యువజన సంఘం రూ.10 వేల ఆర్థిక సహాయం




**కేసముద్రం జూలై 11 (పీపుల్స్ డైరి )** మండలంలో ని అర్పణపల్లి మృతి చెందిన కంచ ఐలయ్య కుటుంబాన్ని కురుమ యువజన సంఘం ఆదుకుంది. ఐలయ్య అకాల మరణంతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న సంఘ సభ్యులు స్పందించి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. కురుమ యువజన సంఘ అధ్యక్షులు చీర కృష్ణ మాట్లాడుతూ, కురుమ యువజన సంఘం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని, కష్టంలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం కూడా మృతుడి కుటుంబానికి తగిన సహాయం అందించాలని కోరారు. కార్యదర్శి గోవింద కుమార్ మాట్లాడుతూ, సమాజంలో మానవత్వంతో మెలగాలని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంఘ సభ్యులు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చిట్టె కుమార్, చీర వెంకన్న, కంచ శ్రీను, సాయిబాబా, కెంచ కుమార్, మరాఠి విజేందర్ కొనగొండ వెంకన్న సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## జూలై 13న పిల్లలకు నులిపురుగుల నివారణ కార్యక్రమం

### మండల వైద్యాధికారి కిరణ్ రాజ్

**నర్సంపేట జూలై 11 (పీపుల్స్ డైరీ) :** జూలై 13 సోమవారం రోజున 1 నుండి 19 సంవత్సరాల పిల్లలలో నులిపురుగుల నివారణ కోసం వారి ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా నులిపురుగుల నివారణ కార్యక్రమ నిర్వహణ ఉంటుందని, కావున తప్పక ఆ రోజున ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడి కేంద్రములలో పిల్లలకు అనగా 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి ఆల్బెండజల్ మాత్రలు వేయటం జరుగుతుందని వైద్యాధికారి కిరణ్‌రాజ్ తెలిపారు. ప్రతి పాఠశాలలో కూడ భోజనం చేసిన తరువాత కొంత సమయం తర్వాత ఆల్బెండజల్ టాబ్లెట్స్ పిల్లలకు వేసెదరు అని డా. కిరణ్ రాజ్ వైద్య అధికారి వెల్లడించారు. ఒకవేళ ఆల్బెండజల్ టాబ్లెట్స్ వేసుకొనని పిల్లల కు మళ్లీ జూలై 20 నాడు మాపాప్ డే ఉంటుంది. కావున ఈ కార్యక్రమం విజయ వంతం అయేలాగా సహకరించ గలరని డా.కిరణ్ రాజ్ తెలియచేసారు.



## బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలి



**చిట్యాల, జూలై 11(పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండలంలోని నైన్ పాక భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామాల మధ్యలో రూ. 4 కోట్లతో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. శనివారం ఆయన చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ నైన్ పాక నేరేడుపల్లి వజీనపెల్లి గోర్లవీడు జంగేడు కొంపెల్లి కాసింపల్లి గ్రామాలకు శాశ్వతంగా డబుల్ రోడ్డు మంజూరు చేసి పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గిద్దముత్తారం బూర్నపల్లి వెలిశాల గ్రామాల ప్రజలంతా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేస్తే దగ్గర దారి అవుతుందన్నారు. నైన్ పాక నేరేడుపల్లి మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేస్తే పై గ్రామాల ప్రజలకు దూరాబారం సమయాభారం తగ్గుతుంది అన్నారు.

## చర్లపల్లి పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

**పీపుల్స్‌డైరీ–నడికూడ :** ప్రపంచ జనాభా దినోత్సవం నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ఈ ఏడాది (2026) ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క అధికారిక థీమ్: "యువత ఆశలు, ఆకాంక్షలను నేడు, భవిష్యత్తు కోసం సాకారం చేయడం". ఇది ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభా, కుటుంబ నియంత్రణ, విద్య మరియు మహిళల హక్కుల పై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించబడిందనీ, ప్రపంచ జనాభా దినోత్సవం 2026 విశేషాలు ఈ దినోత్సవాన్ని 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించింది. ప్రస్తుత ప్రపంచ జనాభా 830 కోట్లకు పైగా ఉందనీ ఒకప్పుడు జనాభాను నియంత్రించడం ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు చాలా దేశాలలో పిల్లలను కనాలనే ఆసక్తి తగ్గడం, జననాల రేటు పడిపోవడం అనేది కొత్త చర్చకు దారితీస్తోందనీ ఈ నేపథ్యంలోనే, యువత జీవన విధానం, వారి ఆలోచనలు, కుటుంబ నియంత్రణ మరియు భవిష్యత్తు ప్రణాళికలపై దృష్టి సారించి ఈ ఏడాది థీమ్‌ను రూపొందించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, ప్రీ ప్రైమరీ టీచర్ బండి శ్వేత, ఆయాలు మరియు విద్యార్థిని.విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణకు వరం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణ కష్టాలు పూర్తిగా తీరిపోనున్నాయి. బుల్లెట్ రైలు ఎక్కితే హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం ఒక గంట పది నిమిషాల్లోనే చేరుకోవచ్చని రైల్వే మంత్రి వివరించారు. అలాగే వ్యాపార రాజధాని ముంబైకి రెండు గంటల ఇరవై నిమిషాలు, చెన్నై నగరానికి కేవలం రెండు గంటల్లోనే దూసుకుపోవచ్చని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ దేశ రవాణా రంగంలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు.

ఇదే గ్యాప్‌లో ఈ ప్రాజెక్టుల క్రెడిట్ కోసం కొందరు పాకులాడుతున్నారంటూ విపక్షాలపై మంత్రి మండిపడ్డారు. దీని పూర్తి క్రెడిట్ ప్రధాని మోదీకే దక్కుతుందని, గత యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో కేవలం రూ.800 కోట్లు మాత్రమే ఇస్తే.. తమ ప్రభుత్వం ఒక్క తెలంగాణకే ఏకంగా రూ.5000 కోట్ల రైల్వే నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. ఈ నిధుల వరద వల్లే రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయని స్పష్టంచేశారు.

# కొత్త రైల్వే ప్రాజెక్టు


(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ, యాజమాన్య వ్యవహారాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు రైల్వే చట్టం–1989లోని సెక్షన్ 2 (7ఏ) ప్రకారం ఈ నియామకాలు జరిగాయి. గెజిట్ నోటిఫికేషన్ అధికారికంగా ప్రచురితమైన తేదీ నుంచే సదరు ఆర్డీవోలు ఈ ప్రత్యేక బాధ్యతలను స్వీకరించినట్లు పరిగణించాల్సి ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ మోతీలాల్ భూక్యా స్పష్టం చేశారు.

ఈ క్వాడ్రప్లింగ్, డబ్లింగ్ పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రవాణా వ్యవస్థ గణనీయంగా మెరుగుపడనుంది. ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి వరంగల్ మీదుగా విజయవాడ వైపు వెళ్లే ప్రధాన మార్గంలో ప్రయాణికుల రద్దీ ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. అంతేకాకుండా.. పారిశ్రామిక, వాణిజ్య రంగానికి ఊతమిస్తూ రైల్వేల ద్వారా జరిగే సరుకు రవాణా మరింత వేగవంతంగా, సులభతరంగా మారేందుకు ఈ అదనపు రైల్వే లైన్లు దోహదపడతాయని అధికారులు వెల్లడించారు.

## కిషన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

### బిజేపి నాయకులు ఊర నవీన్ రావు



గణపురం, జూలై 11 (పీపుల్స్ డైరీ) : కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ మండల నాయకుడు ఊర నవీన్ రావు కోరారు. శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన ఈ మేరకు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కొంపెల్లి రోడ్డులోని ఆర్ఎల్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఐదుగురు ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అనంతరం మంగళవారం ఉదయం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామ శివారులో ఉన్న కాకతీయ లాంగ్‌వాల్ ప్రాజెక్టు కార్మికులతో కేంద్ర మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఊర నవీన్‌రావు విజ్ఞప్తి చేశారు.

# భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జూలై 11 పీపుల్స్ డైరీ :** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచారగృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయం నుండి భూ రీ-సర్వే, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హైదరాబాద్ నుండి రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహనిర్మాణ శాఖ డైరెక్టర్ విపి గౌతం తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

### రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ

తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి
- రేగొండ మండలంలో రూ.2.50 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి జూలై 11పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. రూపిరెడ్డిపల్లి, పోచంపల్లి, మడతపల్లి, పొనగండ్ల, గుడిపల్లి, పెద్దపల్లి, గడిపల్లి, రేగొండ, రావులపల్లి, జూబ్లీ నగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే దమ్మన్నపేట గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనుల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి సుమారు రూ.2.50 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ

గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మెరుగైన రోడ్డు కనెక్టివిటీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రహరీ గోడల నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా వైద్య అధికారి మధుసూదన్.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కు ఏర్పాట్లు పూర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్



**భూపాలపల్లి జూలై 11 పీపుల్స్ డైరీ :** ఈనెల 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ,జూలై 13 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించిన ట్రైనింగ్ లను పిహెచ్సి లలో పూర్తి చేశామని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు కళాశాలలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవగాహన కల్పిస్తున్నామని జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు 70,773 మంది ఉండగా వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధంగా ఉంచామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరిపడా మాత్రలను పంపిణీ చేశామని పేర్కొన్నారు .ఉదయం స్కూల్లో ప్రార్థన చేసిన తర్వాత పిల్లలకు చేతులు పరిశుభ్రత, ఆల్బెండజోల్ మాత్రల గురించి తెలియజేయాలన్నారు ,ఈనెల 13వ తేదీ మాత్రలు వేసుకొని పిల్లలకు తేదీ 20-7-2026 నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని ,వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, పాఠశాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆల్ బెండజోల్ మాత్ర కడుపులో పెరిగే నులిపురుగులను, నిర్మూలిస్తుందని పిల్లల్లో మంచి ఎదుగుదలతో పాటు చురుగ్గా మానసిక శారీరక ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆల్బెండజోల్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని నిపుణులైన పిల్లల వైద్యుల సేవలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు, గోర్లు శుభ్రంగాను చిన్నవిగా ఉండాలని, శుభ్రమైన నీటిని త్రాగాలని ,తినే పదార్థాలపై మూతలు పెట్టాలని పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని భోజనం చేసేముందు మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులను శుభ్రంగా కడుకోవాలని బహిరంగ మలవిసర్జన చేయరాదన్నారు ,మరుగుదొడ్డిని ఉపయోగించాలని పాదరక్షలు ధరించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కడుపులో నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధి సరిగా ఉండకపోవడం ఆకలి లేకపోవడం కడుపునొప్పి వికారం వాంతులు విరేచనాలు బలహీనత బరువు తగ్గడం మొదలైన అనేక సమస్యలు ఉంటాయని నులిపురుగుల నిర్మూలన వల్ల చదువులు ఆటపాటల్లో చురుగ్గా ఉండడం మెరుగైన రక్తహీనత మెరుగైన పోషకాహార స్థితి పాఠశాలలో మెరుగైన హాజరు మొదలైన అనేక ప్రయోజనాలు ఉన్నందున ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల ,ఒకేషనల్ కళాశాలల సెంటర్లు, అనాథ ఆశ్రమాలు, అంగన్వాడి సెంటర్లు అన్నీ చోట్ల ఉండే పిల్లల కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని మీ పిల్లలకు నులిపురుగుల నుండి రక్షించాలని 13వ తేదీ నాడు ఆల్బెండజోళ్ళు మాత్రలు వేసుకొని పిల్లల కోసం 20వ తేదీ నాడు మాప్ కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా అధికారులు మీడియా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు తల్లిదండ్రులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 423 ప్రైవేట్ పాఠశాలలు 69 జూనియర్ కాలేజెస్ 32 అంగన్వాడి సెంటర్స్ 64 ఉన్నాయి వీటన్నిటిలో జూలై 13న ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగుతుంది ఆల్బెండజోల్ టాబ్లెట్ 400ఎంజి కలిగి ఉంటుంది 1-2 సంవత్సరముల పిల్లలకు హాఫ్ టాబ్లెట్ క్రష్ చేసి ఇవ్వాలి 2-3 సంవత్సరంలో పిల్లలకు ఫుల్ టాబ్లెట్ క్రష్ చేసి ఇవ్వాలి 4-19 పిల్లలకు ఫుల్ టాబ్లెట్ నోట్లో వేసి చప్ప రించమని చెప్పాలి అని తెలియజేసారు

# వీడియో కాన్ఫరెన్స్ లో వీక్షిస్తున్న ఆత్మ చైర్మన్ సభ్యులు




**ఏటూరు నాగారం జూలై 11 (పీపుల్స్ డైరీ) :** రైతు భరోసా ఆశీర్వాద సభను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించిన జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా ఆశీర్వాద సభను ఏటూరునాగారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, ఏటూరునాగారం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కర్ల అరుణ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసి 73 లక్షల 30 వేల మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే 1 కోటి 51 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయం అందించగా, ఇప్పటివరకు రైతు భరోసా పథకం కింద మొత్తం రూ.36,321 కోట్ల పెట్టుబడి సహాయం రైతులకు అందించినట్లు సభలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, వ్యవసాయ శాఖ అధికారి (ఏ.ఓ) వేణుగోపాల్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ.ఈ.ఓ) రవికుమార్, వార్డ్ ఉమ్మగాని రమేష్,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి పోలీసులకు ఫిట్‌నెస్ పరేడ్



**హసన్‌పర్తి, జూలై 11(పీపుల్స్ డైరీ) :** విధి నిర్వహణలో సమర్థత పెంపుతో పాటు శారీరక, మానసిక దృఢత్వం కోసం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో శనివారం ప్రత్యేక ఫిట్‌నెస్ పరేడ్ నిర్వహించారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరేడ్‌లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి పరేడ్‌లు విధి నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పరేడ్‌లో ఎస్ఐలు దేవేందర్, రవి, గోవర్ధన్, ఏఎస్ఐ మల్లికార్జున్‌తో పాటు కానిస్టేబుళ్లు సుమన్, సోమన్న, వెంకట్, తిరుపతి, యాదయ్య, రాజ్‌కుమార్, హరి, సతీష్, విజేందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి వృద్ధురాలి మృతి




**హసన్‌పర్తి, జూలై 11(పీపుల్స్ డైరీ) :** హసన్‌పర్తి మండల కేంద్రంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ వృద్ధురాలు చెరువులో పడి మృతిచెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. హసన్‌పర్తి గ్రామానికి చెందిన కోడూరి మీనయ్య భార్య రాజమణి (71) గత పదేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతోంది. శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతుకుతుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో హసన్‌పర్తి పెద్ద చెరువులో ఆమె మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త మీనయ్య ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఎస్ఐ డి. దేవేందర్ దర్యాప్తు చేపట్టారు. మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.

# మండల కేంద్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు



**ఏటూరు నాగారం 11(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు వినుకొండ చక్రవర్తి ఆధ్వర్యంలో బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు కాల్చి బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు టపాకాయలు కాల్చి వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కేరళ ఎల్లయ్య , మండల ప్రధాన కార్యదర్శిలు కర్ణ సంపత్, కందడి ఎలంధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి, దుర్గం దుర్గారావు, అటిక నాగేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు గాడి చర్ల రాజశేఖర్ మండల నాయకులు ఎర్నవడ్ల జగన్, నరాల రవి, బొల్లె శ్రీను, గడ్డం శ్రీధర్, బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ మండల యువ నాయకులు దుర్గం శ్రావణ్, కొండ గొర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి



**భూపాలపల్లి జూలై 11 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలోనీ సిసిఎస్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో భాగంగా, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి (ఎస్ఎం) గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 07 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి పేకాటలో వినియోగిస్తున్న 4,850/- నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదుతో పాటు, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజలను హెచ్చరిస్తూ, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని కోరడం జరిగింది.


## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..ఎస్సై రాజు

### చైన్ స్నాచింగ్, బైక్ చోరీలపై ప్రజలకు సూచనలు..



**భీమదేవరపల్లి జూలై 11 (పీపుల్స్ డైరీ ) :** వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో ఇటీవల చైన్ స్నాచింగ్‌లు, బైక్ చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో భీమదేవరపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ఎస్సై రాజు సూచించారు. ఈ మేరకు మండలంలోని సర్పంచ్‌లకు ప్రత్యేక సమాచారం పంపారు. ముఖ్యంగా మహిళలు ఉదయం, రాత్రి వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు విలువైన బంగారు ఆభరణాలు ధరించ వద్దని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత కోసం అందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై రాజు విజ్ఞప్తి చేశారు.

## భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ విరాళం



**భీమదేవరపల్లి, జూలై 11, (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ. 50 వేల విలువైన 80 లీటర్ల సామర్థ్యం గల బ్లూ స్టార్ వాటర్ కూలర్‌ను శనివారం నాడు దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమానికి మార్పాటి వెంకట రాజి రెడ్డి, మార్పాటి జయప్రకాశ్ రెడ్డి, మార్పాటి ప్రదీప్ రెడ్డి, మార్పాటి ప్రవీణ్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దాతలు అందించిన ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమాజంలో మరింత మంది దాతలు విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, ప్రదీప్ కుమార్, రాజేంద్రం, మోహన్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు సైతం దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సైదాపూర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**సైదాపూర్ జూలై 11 ( పీపుల్స్ డైరీ):** సైదాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని మండల శాఖ అధ్యక్షులు దంచినల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి తీసుకురావాలని ఆశించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వీరమల్ల రవీందర్ రెడ్డి, జంపాల సంతోష్, రాముల పల్లె సర్పంచ్ హనుమల్ల రామ్ రెడ్డి, వడ్లకొండ రవికుమార్ రెడ్డి,మెరుగు శ్రీనివాస్, పోతరాజు సుధాకర్ కొల్లిపాక తిరుపతి భైర శ్రీనివాస్ సత్యం, దొమ్మాటి వీరన్న, తోటి శ్రీనాథ్, యాదగిరి, రాములు, మునిపల అశోక్,నెల్లి శ్రీనివాస్,గణేష్,ప్రసాద్ రెడ్డి,మల్లారెడ్డి,కిరణ్,సాగర్,సతీష్, రవికుమార్,శ్రీకాంత్, సంతోష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి జూలై 11 (పీపుల్స్ డైరీ ) :** భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు,కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారికి విశేష అభిషేక పూజలు జరిపారు. బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షిస్తూ వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం, ముల్కానూర్ లోని అంబేద్కర్ చౌరస్తా లో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ చౌరస్తా పరిసరాల్లో పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... "తెలంగాణలో బీజేపీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటంలో అలుపెరగని శ్రామికుడిగా నిలిచిన మన ప్రియతమ నేత, కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఆ వీరభద్ర స్వామి ఆశీస్సులతో, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో వారు దేశ ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ సమాజానికి మరింతగా సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాము. నిరంతరం ప్రజాక్షేత్రం లో ఉండే సంజయ్ అన్నకు భీమదేవ రపల్లి మండల ప్రజల, కార్యకర్తల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, రసూల్ పల్లె సర్పంచ్ బోయినీ మహేష్, గుండెల్లి సదానందం, పయ్యావుల రాజు, కంకణ సదానందం, మేకల రాజు, తీగల రాజు, శనిగరపు ఐలయ్య, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్, రామారావు భద్రయ్య, అయిత సాయి తేజ, దొంగల రానా ప్రతాప్, బొల్లంపల్లి శ్యామ్, సింగం రాజేందర్, రామారావు అర్జున్, గణేష్, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రిగా ఎదిగిన బండి సంజయ్...

### బత్తుల శంకర్ బాబు-హుస్నాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షుడు



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 11 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ శివతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ కుమార్ యువతకు ఆదర్శమని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారి, కార్యదర్శులు వడ్డెపల్లె లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, సీనియర్ నాయకులు కాయిత అరుణ్ రెడ్డి, ఆశాడపు శ్రీనివాస్, అబ్బిడి లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బొనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, మొలుగూరి గణేష్, నాయకులు ఎల్కపల్లి నవీన్, రమేష్, శ్రీను, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పొట్లపల్లి రాజేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### భక్తిశ్రద్ధలతో రెండో రోజు ప్రత్యేక పూజలు



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూలై 11 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండో రోజు శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాపిత దేవతా పూజ, మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం, చండీ హోమం, రుద్ర హవనం తదితర విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోగా, బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణ అధికారి పి. కిషన్ రావు, అర్చక బృందం, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## అక్కన్నపేట మండల కేంద్రంలో ఘనంగా బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**అక్కన్నపేట, జులై 11, ( పీపుల్స్ డైరీ) :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడు కలను శనివారం అత్యంత వైభవంగా నిర్వ హించారు. అక్కన్నపేట మండల భారతీయ జనతా పార్టీ ( బిజెపి) అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ... మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకోవడం జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షింశిస్తు. ఈ వేడుకల్లో బీజేపీ నాయకులు సిద్దిపేట జిల్లా ఎస్టి మోర్చ అధ్యక్షులు మోహన్ నాయక్,అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణ కంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, బిజెపి నాయకులు గూగులోతు తిరుపతి నాయక్ జంగపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు మలోత్ రాజ్ నాయక్, బానోతు రవీందర్, ఉప సర్పంచ్ అర్జున్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ వేముల ప్రసాద్, సంక్రే సంతోష్,కొండ్ల సంజీవరెడ్డి,జన్నరపు కళ్యాణ్, లౌడియా రైనా నాయక్,భూఖ్య తిరుపతి నాయక్,మాలోత్ సంతోష్ నాయక్,కందుకూరి జగదీశ్వర్ చారి, రాజు, వేముల శ్రీనివాస్, మోత్కులపల్లి రాజు,మిట్టపల్లి కుమారస్వామి,బొంకూరి రజినీకాంత్, అవుల కుమార్, మిట్టపల్లి సత్యనారాయణ, గుండ్ల అశోక్, వేమూగంటి తేజ, ముక్కెర అఖిల్, నేతుల అభిలాష్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా డాక్టర్ సమత ఉచిత వైద్య సేవలు

### బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**హుస్నాబాద్, టౌన్; (పీపుల్స్ డైరీ) జూలై 11 :** హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు బుడగ జంగాల కాలనీ, నల్లరాళ్ల వీధిలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణానికి చెందిన సమతా హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సమత తన వైద్య బృందంతో కలిసి శిబిరంలో పాల్గొని సుమారు 80 మందికి పైగా కాలనీ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ఇంటి వద్దకే చేరవేస్తూ డాక్టర్ సమత అందిస్తున్న సేవలు అభినందనీయమని స్థానికులు కొనియాడారు. పేదలకు ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి సేవలను కొనసాగిస్తామని డాక్టర్ సమత తెలిపారు. ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ వాల సుప్రజ నవీన్‌రావు డాక్టర్ సమతను శాలువాతో సన్మానించి, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. బాలవికాస సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస హుస్నాబాద్ కోఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల, హాస్పిటల్ వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

### ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వొల్లాల శ్రీకాంత్ గౌడ్



**వీణవంక జులై12 ( పీపుల్స్ డైరీ):** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వొల్లాల శ్రీకాంత్ గౌడ్ పాల్గొని, ఓటర్లకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పూర్తి చేయించడంతో పాటు ఓటరు జాబితాలో వివరాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు,చిరునామా మార్పులు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఒక్కరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వివరాలను నమోదు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని. ఆయన అన్నారు అలాగే ప్రజల సహకారంతో అర్హులందరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదు

- గౌరవెల్లి ప్రాజెక్టు పనుల పై మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి పట్టింపు లేదు
- ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ప్రాజెక్టును పూర్తిచేయలేదు
- గౌరవ సతీష్ కుమార్ హయాంలోనే 98శాతం ప్రాజెక్టు పనులు పూర్తి
- బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి



**హుస్నాబాద్ జులై 11,( పీపుల్స్ డైరీ ):** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలకు వస్తుంది కానీ గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంత రైతశీగానికి సాగు నీరు అందించలేక పోతుంది. శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం అని ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయిశీచుకొని అధికారం లోకి వచ్చినారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు పనులు చేయడం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది అన్నట్టు కనబడుతుంది మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టు పూర్తి చేయడం కోసం శ్రద్ధ పెట్టకుండా కేవలం మాటలతోనే కాలం గడుపుతున్నారు అధికారం లోకి వచ్చిన రెండు నుశీడి ప్రతి అధికార సమావేశాలలో గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడుతారు కానీ పనులు పూర్తి చేయించలేని పరిస్థితి ఉంది మీటింగ్ లలో ప్రాజెక్టు పనుల కోసం ఇన్ని కోట్ల వచ్చినావి అన్ని కోట్లు వచ్చినావి అని మాట్లాడుతారు ప్రభుత్వానికి ఇక మిగిలింది రెండు సంవత్సరాలు మాత్రమే ఎప్పుడు కాలువల కోసం భూ సేకరణ పూర్తి చేస్తారు సాగు నీరు ఎప్పుడు ఇస్తారు అని అడుగుతున్నాం కనీసం పదిహేను ఇరువై మంది భూ నిర్వహసితులను ఒప్పించ లేక పోతున్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో సతీష్ కుమార్ గారు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు దాదాపు నాలుగు వందల మంది భూ నిర్వహసితులను ఒప్పించి దాదాపు 98శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేయిశీచినారు కనీసం ఇప్పటికైన పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించి హుస్నాబాద్ ప్రాంత రైతులను ఆదుకోవాలని మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని కోరుతున్నాం.

## కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**48 జట్లకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని**



**హుజూరాబాద్, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** సొల్లు సారయ్య జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్--వరంగల్ జిల్లా స్థాయి స్మారక కబడ్డీ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. దివంగత సమ్మయ్య (రణధీర్) సీఐ, జి. మల్లయ్య, జి. మూర్తి, జి. బాలరాజ్ స్మారకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్‌రావు మాట్లాడుతూ, కబడ్డీ అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని, ప్రతి ఆటగాడిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందించే గొప్ప ఆట అని అన్నారు. ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొంటున్న 48 జట్లకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం శోభారాణి, వైస్ చైర్‌పర్సన్ అంజలి, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా, మండల కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు



**హుజూరాబాద్, జూలై 11 (పీపుల్స్ డైరీ):** హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సత్యప్రసన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సేవాదళ్ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరకాల శంకర్ కు కళాకారుల ఘన నివాళి-సినీ కవి గాయకులు తెల్లం మురళి మధు



**హుస్నాబాద్: టౌన్ (పీపుల్స్ డైరీ) జులై 11 :** ప్రజా చైతన్యం కొసం సామాజిక జానపద గీతాలు రచనలు చేసిన మండలంలోని నకేరకొమ్ముల గ్రామానికి చెందిన కరకాల శంకర్ హఠాత్ మరణం కళారంగాని శంకర్ కుటుంబానికి అత్యంత తీరని లోటని సిని గేయ రచయిత సీనియర్ గాయకులు తెల్లం మురళి మధు అన్నారు. శనివారం నాడు కరకాల శంకర్ దశదిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులు కళాకారులు ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తెల్లం మురళి మధు మాట్లాడుతూ దేశంలో న్యాయం కోసం నలిగి పొతున్నా ప్రజల చైతన్యం కలిగించేందుకు కరకాల శంకర్ రాసిన పాటలు సాహిత్యం మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. శంకర్ మరణించిన ఆయన రాసిన పాటలు సాహిత్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. కరకాల శంకర్ రాసిన పాటలను హుస్నాబాద్ కు చెందిన టివి,రెడియో జానపద సినీయర్ గాయకులు గడిపె మల్లేశ్ పాడి వినిపించడంతో కుటుంబ సభ్యులు బంధువులను కంటతడి పెట్టించాయి. కరకాల శంకర్ తొ గత 3 దశాబ్దాలకు పైగా ఉన్న అనుబంధం కలిసి పాడిన పాటలు తెలంగాణ ఉద్యమ ప్రజా పోరాటాలు గత స్మృతులను గడిపె మల్లేశ్ గుర్తు చేసి కరకాల శంకర్ మరణం ప్రజలకు అత్యంత తీరని లోటని గడిపె మల్లేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జెఎసి కొ-చైర్మన్ ద్యాగల సారయ్య కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ అధ్యక్షులు వెన్న రాజు, నాయకులు కొడముంజ మహెందర్,కరకాల శంకర్ సతీమణి స్వరూప,కుమార్తె కప్పల,శివాణి, కప్పల మనోహర్, కుమారులు చరణ్,కిరణ్, కుటుంబ సభ్యులు కరకాల కొమురయ్య మాసం రాజవ్వ, కరకాల రాజయ్య మాసం బాలయ్య, కరకాల కిష్టయ్య, కాయిత రాందాస్, కరకాల శ్రీనివాస్, ఎత్తు పద్మ, కరకాల శంకర్ ముద్దమల్ల కౌసల్య, కరకాల పద్మ, ముద్దమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## 5000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**గుర్రాల సుమన్ రెడ్డి**

**రేగొండ జూలై 11 పీపుల్స్ డైరీ :** 5000 కోట్ల రూపాయలతో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల సుమన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం రేగొండలో మండల కేంద్రంలో మీడియా సమావేశంలో సుమన్ రెడ్డి మాట్లాడుతూ: ఉద్యమకారుల గుర్తింపు లోపం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన, జైలు పాలైన, పోలీస్ కేసులు ఎదుర్కొన్న, బైండోవర్ అయిన, గాయపడిన మరియు క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల వివరాలను నాటి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం (జూన్ 2, 2014) తరువాత ఉద్యమకారులు తమ జీవితాలలో మార్పు వస్తుందని ఆశించినా, విరుద్ధంగా నిరాశ ఎదురై అనేక మంది మనోవేదనతో కాలం చెలించారని, అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. సంక్షేమ పథకాల డిమాండ్ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం:250 గజాల ఇంటి స్థలం ప్రతి నెల 25000 పెన్షన్ ఫ్రీ బస్సు పాస్ ఆరోగ్య భీమా ట్రిపుల్ బెడ్ రూమ్ ఇల్లు విద్యా, ఉద్యోగాలలో 10% రిజర్వేషన్ అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక కార్పొరేషన్ అవసరం ఉద్యమకారుల సంక్షేమ స్కీమ్ మాత్రమే కాకుండా శాశ్వత ప్రాతిపదికన 5000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఉద్యమకారుల సంక్షేమ నిధి రూపకల్పన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గణాంకాలు మరియు సూచనలు గడిచిన 12 సంవత్సరాలలో సుమారు 1200 మంది ఉద్యమకారులు ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో కాలం చెలించారని, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం తోపాటు ఒకరికి పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు.

### ఇతర రాష్ట్రాల ఉదాహరణ

2000లో ఏర్పడిన జార్ఖండ్, ఉతర్కండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఉద్యమకారులకు పెన్షన్, ఆరోగ్య కార్డు, గ్రూప్-డి ఉద్యోగాలలో 5--10% రిజర్వేషన్ కల్పించారని, తెలంగాణలో మాత్రం ఉద్యమకారులను విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య పోరాటం పోలిక నాడు భారత స్వతంత్ర పోరాటం లో 30 కోట్ల భారత ప్రజలు స్వతంత్ర పోరాటం లో పాల్గొన్నారు కానీ భారత ప్రభుత్వం నాడు క్రియాశీలకంగా స్వతంత్ర ఉద్యమం లో పాలుపంచుకున్న వారిని మాత్రమే స్వతంత్ర సమారా యోధులుగా గుర్తించి వారికీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టే నేడు తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల కు సామజిక భద్రత, ఆర్థిక ప్రోత్సాహం అందించాలని అన్నారు.



### వినతి పత్రం సమర్పణ

ఈ నెల 17న ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు ప్రక్రియపై సలహాలు, సూచనలు కలిగిన వినతి పత్రాన్ని కేకే కమిటీకి అందజేస్తామని గుర్రాల సుమన్ రెడ్డి తెలిపారు. సమావేశంలో పాల్గొన్నవారు ఈ సమావేశంలో ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు మాజీ సర్పంచులు కానుగంటి శ్రీనివాస్, సామర్ల శ్రీనివాస్, అనుము రవి, మాడగాని రామచందర్ గౌడ్, గండి తిరుపతి గౌడ్, రూపురెడ్డి లింగారెడ్డి, జూపాక శ్రీనివాస్, వెల్దండి అశోక్, మాచర్ల లింగమూర్తి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం జులై :11 పీపుల్స్ డైరీ :** మండలం లో బిజెపి మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తగట్టు శ్రీ మత్స గిరింద్ర స్వామి దేవస్థానంలో బండి సంజయ్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలం లోని అంబేద్కర్ చౌరస్తా బిజెపి నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేంద్రమంత్రికి బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, రాసమల్ల శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, బొజ్జ సాయి ప్రకాష్, పడాల వెంకటలక్ష్మి, చెర్ల అనిత, రాజేందర్, కొండల్, శ్రీనాథ్, కుమార్, రాజేష్ లతో పాటు వివిధ గ్రామాల బూతు అధ్యక్షుడు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు పేదల సొంతింటి కల

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**భూపాలపల్లి జూలై 11 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం జూబ్లీ నగర్, నారాయణపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన క్యాతమ్ మౌనిక--విజేందర్, తనుగోజు రమ--లింగయ్య గార్ల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఒక చారిత్రాత్మక ఘట్టమని, పేదలకు సొంతింటి కలను సాకారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**అక్కన్నపేట, జులై 11, ( పీపుల్స్ డైరీ) :** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అందులో భాగంగా ఈరోజు గ్రామంలో ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీసీ రోడ్ల నిర్మాణం ఎంతో దోహదపడుతుంది. ఉపాధి హామీ ( ఎనర్జీ ఎస్ ) నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో అంతర్గత రహదారులను మెరుగుపరుస్తున్నాం. నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలి కోరినారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు మోహన్ నాయక్ స్థానిక ఉపసర్పంచ్ గూగులోతు అర్జున్ నాయకు మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్,సక్ర సంతోష్,వార్డ్ మెంబర్ దత్తాత్రేయ, సంతోష్ తిరుపతి రాజు గ్రామ పెద్దలు లింగ నాయక్,బిక్య నాయక్ శంకర్ నాయక్, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ఉప్ప సర్పంచ్ కుమార్



**సైదాపూర్ జులై 11 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప్ప సర్పంచ్ దుస్స కుమార్ పాల్గొని, ఓటర్లకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పూర్తి చేయించడంతో పాటు ఓటరు జాబితాలో వివరాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు,చిరునామా మార్పులు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఒక్కరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించారు. సర్వేలో అంగన్వాడీ టీచర్ బి ఎల్ ఓ జుబేదా బేగం గ్రామస్తులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పేరాల నాగయ్య



**హుజూరాబాద్, జూలై 11,(పీపుల్స్ డైరీ) :** బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పేరాల నాగయ్య నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి గోర్ల అయిలయ్య యాదవ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లాలో బీసీల సామాజిక, రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు, వారి సమస్యల పరిష్కారానికి పేరాల నాగయ్య చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేరాల నాగయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి గోర్ల అయిలయ్య యాదవ్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం నాయకులు భీమ సాయిలు యాదవ్, సందేల వెంకన్న, కందికొండ మట్నగిలి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, బీసీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీలను సంఘటితం చేసి చట్టసభల్లో తగిన రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తానని పేరాల నాగయ్య పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియలో నిర్లక్ష్యానికి నోచాన్స్

**టి. మల్లికార్జున్-హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జులై 11** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ సూచించారు. శనివారం పట్టణంలోని వివిధ హెల్ప్‌డెస్క్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లు, ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. హెల్ప్‌డెస్క్‌ల వద్దకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కమిషనర్, ఎన్యుమరేషన్ పత్రాలపై వారు అడిగిన సందేహాలకు అక్కడికక్కడే సమాధానాలు ఇచ్చి పూర్తి అవగాహన కల్పించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సూపర్వైజర్లు, వార్డు ఆఫీసర్లు, బీఎల్వోలు తప్పనిసరిగా విధులకు హాజరై బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనను ఏమాత్రం సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయడమే లక్ష్యమని కమిషనర్ మల్లికార్జున్ పేర్కొన్నారు.

# మహిళ అనుమానాస్పద మృతి

**బావిలో మృతదేహం లభ్యం -- అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**హుజూరాబాద్, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ పట్టణంలో ఓ మహిళ బావిలో మృతదేహంగా కనిపించడం కలకలం రేపింది. మహిళ మృతదేహం మెడకు నవారు పట్టె తాడు బిగించి ఉండటంతో ఘటనపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. దీంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హుజూరాబాద్ పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం సమీపంలోని ఓ బావిలో మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ కరుణాకర్, ఎస్ఐలు రవి, కృష్ణారావు సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీశారు. మృతురాలిని లిచింత సునీత (45)లిగా గుర్తించారు. ఆమె భర్త గతంలో మృతి చెందగా, ఇద్దరు పిల్లలతో కలిసి హుజూరాబాద్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు సునీత మెడకు నవారు పట్టె తాడు బిగించి ఉండటాన్ని గుర్తించారు. దీంతో మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మరణానికి గల ఖచ్చితమైన కారణం పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరమే వెల్లడవుతుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు సీఐ కరుణాకర్ వెల్లడించారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలికితీయాలని, నేరం జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం జులై :11 పీపుల్స్ డైరీ :** మండలం లో బిజెపి మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తగట్టు శ్రీ మత్స గిరింద్ర స్వామి దేవస్థానంలో బండి సంజయ్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలం లోని అంబేద్కర్ చౌరస్తా బిజెపి నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేంద్రమంత్రికి బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, రాసమల్ల శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, బొజ్జ సాయి ప్రకాష్, పడాల వెంకటలక్ష్మి, చెర్ల అనిత, రాజేందర్, కొండల్, శ్రీనాథ్, కుమార్, రాజేష్ లతో పాటు వివిధ గ్రామాల బూతు అధ్యక్షుడు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో తృటిలో తప్పిన భారీ అగ్నిప్రమాదం

- **భారత్ పెట్రోల్ బంక్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు -- సిబ్బంది సమయస్ఫూర్తితో ప్రమాదం తప్పింది**



**హుజూరాబాద్, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ పట్టణంలోని వరంగల్ ప్రధాన రహదారిపై పెద్ద పాపయ్యపల్లె క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న భరత్ పెట్రోల్ బంక్‌లో శనివారం అర్ధరాత్రి తృటిలో భారీ అగ్నిప్రమాదం తప్పింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు, వాహన దారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పెట్రోల్ బంక్ యజమాని చొక్కయ్య తెలిపిన వివరాల ప్రకారం, బంక్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ముందుగా షార్ట్ సర్క్యూట్ జరిగింది. దాని ప్రభావంతో బంక్‌లోని ఎలక్ట్రిక్ కంట్రోల్ స్టార్టర్ ప్యానల్‌కు హై వోల్టేజ్ చేరి, విద్యుత్ సరఫరా క్యాబిన్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. మంటలు, పొగలు రావడాన్ని గమనించిన బంక్ యజమాని వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేశారు. మేనేజర్ స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది ఎలాంటి ఆలస్యం చేయకుండా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, కార్బన్ డయాక్సైడ్ సిలిండర్లు, ఇసుక బకెట్ల సహాయంతో మంటలను క్షణాల్లో అదుపులోకి తీసుకొచ్చారు. పెట్రోల్ బంక్ వంటి అత్యంత ప్రమాదకర ప్రాంతంలో మంటలు పెట్రోల్ ట్యాంకులకు వ్యాపించకముందే అదుపులోకి రావడంతో భారీ ప్రాణ, ఆస్తి నష్టం తప్పింది. ఒకవేళ మంటలు ట్యాంకులకు అంటుకుని ఉంటే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి పెద్ద ప్రమాదాన్ని అడ్డుకున్న బంక్ యజమాని, మేనేజర్ మరియు సిబ్బందిని స్థానికులు, వాహనదారులు అభినందించారు.

# భూమి అడవి సహజ వనరుల రక్షణకై ఉద్యమించాలి

- **ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్ రావు మోకాశి**

**ఏటూరు నాగారం జులై 11 (పీపుల్స్ డైరీ) :** గిరిజ నేతరుల చేతిలో మాయమైపోతున్న అడవి, సహజ వనరుల రక్షణకై ఆదివాసీలందరూ ఏకమై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్ రావు మోకాశి అన్నారు. శనివారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ఆదివాసి విస్తృత స్థాయి సమావేశం మొదటి రోజు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయిబాబా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో అనేక సమస్యలను ఆదివాసులు ఎదుర్కొంటున్నారని, భూమి-అడవి- సహజ వనరుల దోపిడీ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజ నేతరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం కల్పిస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన భూ బదలాయింపు నిరోధక చట్టం, అటవీ హక్కుల చట్టం-2006, పెసా చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజులలో తమ బాట తమకే దక్కే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సేన రాష్ట్ర నాయకులు మడి




సాయిబాబు, గుండు శరత్, సోడే వెంకటేశ్వర్లు, పొడెం సమ్మయ్య, రాయిసిడం జంగూ పటేల్, చింత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కొత్తకొండ వీరభద్రుని సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు

**భీమదేవరపల్లి జూలై 11 (పీపుల్స్ డైరీ ) :** భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు,కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారికి విశేష అభిషేక పూజలు జరిపారు. బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షిస్తూ వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం, ముల్కనూర్ లోని అంబేద్కర్ చౌరస్తా లో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ చౌరస్తా పరిసరాల్లో పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... "తెలంగాణలో బీజేపీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటంలో అలుపెరగని శ్రామికుడిగా నిలిచిన మన ప్రియతమ నేత, కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఆ వీరభద్ర స్వామి ఆశీస్సులతో, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో వారు దేశ ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ సమాజానికి మరింతగా సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాము. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండే సంజయ్ అన్నకు భీమదేవరపల్లి మండల ప్రజల, కార్యకర్తల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, రసూల్ పల్లె సర్పంచ్ బోయినీ మహేష్, గుండెల్లి సదానందం, పయ్యావుల రాజు, కంకణ సదానందం, మేకల రాజు, తీగల రాజు, శనిగరపు ఐలయ్య, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్, రామారావు భద్రయ్య, అయిత సాయి తేజ, దొంగల రానా ప్రతాప్, బొల్లంపల్లి శ్యామ్, సింగం రాజేందర్, రామారావు అర్జున్, గణేష్, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కోహెడ జూలై 11 (పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా వింజపల్లి గ్రామంలోని అంగన్వాడీ 1,2 సెంటర్లోని బడిపిల్లలకు బీజేపి గ్రామశాఖ అన్నాడి మధు సూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పలకలు అందించి కేక్ కట్ చేసి కేక్ స్వీట్లు బిస్కెట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజి ఎంపీటీసీ ద్యాగటి సురేందర్ వార్డుమెంబర్లు ద్యాగటి సతీష్ కుమార్ అక్కరవేని సంపత్ నాయకులు అన్నాడి లక్ష్మారెడ్డి కారకర్తలు అన్నాడి సంతోష్ రెడ్డి ఇప్పలపల్లి సునీల్ విశ్వనాధం రాజయ్య, అంగన్వాడీ టీచర్లు తాండ్ర సునీత, ద్యాగల అంజమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రవివర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా మాచర్ల కుమారస్వామి నియామకం



**భీమదేవరపల్లి జూలై 11 (పీపుల్స్ డైరీ ) :** భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీని శనివారం పార్టీ ప్రకటించింది. ఈ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా భీమదేవరపల్లి మాచర్ల కుమారస్వామి నియమించినట్లు సంబంధిత నాయకులు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, అలాగే రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి మాచర్ల కుమారస్వామి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇది బాధ్యత కాదు... నాపై ఉంచిన నమ్మకం. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలకు అండగా నిలవడంలో, ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేస్తాను" అని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఆధ్యాత్మికత, సంప్రదాయాలు మన సంస్కృతికి మూలస్తంభాలు

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ శనివారం అంగడిపేటలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ, బొడ్రాయి గ్రామానికి ఆధ్యాత్మిక రక్షణను ప్రసాదించే పవిత్ర చిహ్నమని, గ్రామ ఐక్యత, శాంతి, సౌభాగ్యాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన పూర్వీకులు అందించిన సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని పరిరక్షించడంతో పాటు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన అనేది గ్రామ దేవతా ఆరాధనలో ముఖ్యమైన సంప్రదాయ కార్యక్రమంగా భావించబడుతుంది. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఇంటిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు, భక్తులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
ఆదివారం, 12 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 126


# 'పేదల కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం'

### సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులున్నారు.

# కేసముద్రం వద్ద తప్పిన ఘోర రైలు ప్రమాదం

### గేట్ మెన్ నిర్లక్ష్యమే కారణం

**కేసముద్రం జూలై 11,(పీపుల్స్ డైరి )** 8మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నే సమీపంలో సోమవారం రైలు ప్రమాదం తప్పింది. గేట్ మెన్ నిర్లక్ష్యం కారణంగా పెద్ద ప్రమాదం తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు.సమాచారం మేరకు, రైలు సమీపిస్తుండగా గేట్ మెన్ లిసిగ్నల్ ఫుట్ బ్యాక్ చేయడంతో లెవెల్ క్రాసింగ్ వద్ద ఒక్కసారిగా సిగ్నల్ ఆఫ్ అయ్యింది. దీంతో రైలు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశారు. ఆకస్మికంగా బ్రేక్ వేయడంతో రైలులోని ప్రయాణికులు నిద్ర నుండి హులిక్కిపడ్డారుక్షణాల్లో జరగాల్సిన ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే అధికారులు పరిస్థితిని పరిశీలించారు. గేట్ మెన్ విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించి ఆయన తీరుపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈ ప్రమాదం తప్పడంతో స్థానికులు, ప్రయాణికులు రైల్వే సిబ్బంది నిర్లక్ష్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బయోమెట్రిక్ నవీకరణ పూర్తి చేయాలి

■ డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్



**మట్టెవాడ, జూలై 11 (పీపుల్స్ డైరీ):** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ పూర్తి చేయాలని వరంగల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ అన్నారు. శనివారం స్థానిక కృష్ణాకాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ నవీకరణ కేంద్రం నిర్వహిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నిర్ధారించిన తేదీల్లోగా విద్యార్థుల బయోమెట్రిక్ (వేలిముద్రలు), ఐరిస్, అడ్రస్ తదితర వివరాలను నవీకరించుకోవాలని సూచించారు. పిల్లల ఐదవ ఏట తీసుకున్న వేలిముద్రలను 15 సంవత్సరాల వయసులో తిరిగి వేలిముద్రల నవీకరణ చేపట్టాలని అన్నారు. కళాశాలలో చేరిన విద్యార్థుల వివరాల ప్రకారం ఎప్పటికప్పుడు ప్రభుత్వ సదుపాయాలను పొందడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న తరగతులను పరిశీలించారు. పలువురు నూతన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరదృతి, లైబ్రేరియన్ వనమాల, అధ్యాపకులు శర్మ, హరికృష్ణ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు సర్ లో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

### సర్ ఫారం పూరించి బిఎల్ఓ కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూలై 11 (పీపుల్స్ డైరీ) :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు బాధ్యతాయుతంగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. టేకులపల్లి మండలం దాసు తండాలోని తన నివాసంలో ఆమె స్వయంగా సర్ నమోదు ఫారాన్ని పూరించి స్థానిక బీఎల్‌వోకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుని అవసరమైన వివరాలను పూర్తిగా సమర్పించాలని, ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె అన్నారు.

2002 సంవత్సరానికి ముందు, తర్వాత ఓటు హక్కు పొందిన వారితో పాటు అర్హులైన ప్రతి ఓటరు ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని హరిప్రియ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# బోరు మోటర్ ను ప్రారంభించిన సర్పంచ్



**గణపురం, జులై 11 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలో తాగునీటి సమస్యకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సర్పంచ్ కట్కూరి రాధికా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేం ద్రంలోని ఎస్సీకాలనీ వాసుల తాగునీటి కష్టాలు తీర్చడం కోసం ఇటీవల ఏర్పాటు చేసిన బోరుబావికి శనివారం నూతన మోటర్ ను బిగించి కాలనీ వాసులకు త్రాగునీటి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, నాయకులు బత్తిని రాజు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రాజేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా ప్రాముఖ్యతపై అవగాహన



**మొగుళ్ళపల్లి జులై 11( పీపుల్స్ డైరీ ):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రపంచ జనాభా ప్రాముఖ్యతపై వైద్యాధికారి డాక్టర్. నవత ఆదేశాల మేరకు. డాక్టర్. సంధ్య ఆధ్వర్యంలో. ప్రజలకు కుటుంబ నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, చిన్న కుటుంబం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎం.జె.పి. తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాలలో రెండో శనివారం సందర్భంగా నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో సీహెచ్‌ఓ రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణ, ఆరోగ్యకరమైన కుటుంబ నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సిహెచ్‌ఓ రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, స్టాఫ్ నర్స్ సరిత, పిహెచ్సి సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మార్చి 2027 నాటికి మూడు విడతల్లో పూర్తి చేయాలని ఆదేశం
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ మంత్రి స్పష్టీకరణ




**ఖమ్మం, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, అయితే చట్టం అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని అంగీకరించారు. భూ భారతి సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని, శుక్రవారమే ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తుచేశారు.

**మార్చి 2027 నాటికి మూడు విడతల్లో..**

రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో భూ రీ-సర్వేను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనిపై ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని మంత్రి తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు చెప్పారు. ఇందుకోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అయితే వీరికి ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 అందజేస్తామని, విధుల్లో చేరని వారికి గడువిచ్చి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు.

**సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణపై ఆరా...**

ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ.. అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని మంత్రి పేర్కొన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ఒక సర్వే నంబరులో కొంత భూమిని ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత (22ఏ) జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

**గుడిసెల్లో నివసించే వారికే తొలి ప్రాధాన్యం..**

మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలని, ఇందులో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రానున్న ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా విద్యాశాఖ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.


# సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**మట్టెవాడ, జూలై 11 (పీపుల్స్ డైరీ):** తూర్పు నియోజక వర్గంలోని 45 మంది లబ్ధిదారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్వగృహంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. 45 మంది లబ్ధిదారులకు రూ.25 లక్షల మొత్తాన్ని ఆర్థిక సహాయం కింద చెక్కుల రూపంలో అందచేశారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనై ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి అందించే ఆర్థిక సహాయం గొప్ప వరదాయని అని అన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా బాగుంటేనే అన్ని బాగుంటాయని అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ఆరోగ్యశ్రీ పథకం కింద పేద ప్రజలకు పది లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, పీసీసీ డెలిగేట్ మెంబర్ నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, తత్తరి లక్ష్మణ్, జన్ను ఆరోహన్, ధూపం సంపత్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, సలీం, గోరంట్ల రాజు, సోమ లక్ష్మి, చాగంటి శ్రీనివాస్, మురళి గౌడ్, కూరతోట సదానందం, ఎల్. శ్రీనివాస్, గిరిగిరి పుష్ప, కాశెట్టి వేణు, బోలుగొడ్డు శ్రీనివాస్, రాముల బాబు, బి.చంద్రమౌళి, బిట్ల రవి, బత్తిని లింగయ్య, మార్త ఆంజనేయులు, గుండేటి సతీష్, వరుణ్ గౌడ్ కొమ్ముల సందీప్, బత్తుల వినోద్, ఇనుగాల బాబు, ఈటల ఉమేందర్, యాదగిరి, బండ్ల సురేందర్, ఇంతియాజ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మహాన్నప్రసాద వితరణ, పండ్ల పంపిణీ





**మట్టెవాడ, జూలై 11 (పీపుల్స్ డైరీ):** తిరుపతి వాస్తవ్యులు డాక్టర్ ఎస్.చంద్రమౌళి గురుస్వామి జూన్ 22న పరమపదించిన సందర్భంగా శనివారం వరంగల్ జేపీఎన్ రోడ్డులోని కరుణశ్రీ నర్సింగ్ హోమ్ వద్ద వరంగల్ అయ్యప్ప గురుస్వామి పోలా ఉమా మహేశ్వర్ గురుస్వామి వారి ఆత్మ శాంతి నిమిత్తం సుమారు వెయ్యి మందికి మహా అన్నప్రసాద వితరణ, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ గురుస్వామి మాట్లాడుతూ చంద్రమౌళి గురుస్వామి తెలుగు రాష్ట్రాలలో అనేక అయ్యప్ప స్వామి దేవాలయాలు, ప్రతిష్టలు చేయించారని అయ్యప్ప మాస పత్రిక నడుపుతూ ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉన్నారని తెలిపారు. తిరుపతి వాస్తవ్యులు అయిన చంద్రమౌళి గురుస్వామి వరంగల్ కు ఎన్నో పర్యాయాలు వచ్చారని వారు తిరుపతి పట్టణంలో అష్టాదశ ధర్మశాస్త్ర దేవాలయ సముదాయము నిర్మించారని మా అయ్యప్పలందరికీ మార్గదర్శకులని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలా ధనుంజయ, డాక్టర్ రాంచందర్ ధరక్, డాక్టర్ శామ్యూల్, డాక్టర్ టి.నరహరి, డాక్టర్ తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు, వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ ఇరుకుల్ల రమేష్, యిరుకుల్ల నాగేశ్వరరావు, మాడిశెట్టి వంశీకృష్ణ, పుల్లూరు ఫణికృష్ణ, నాగార్జున పటేల్, అమర్, నీల రాజన్న, వల్లభోజు రమేష్, వీరస్వామి, అనేకమంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ ఖజానాను దోచుకునే అధికారులను ఉపేక్షించొద్దు
- ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి
- మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ



మణుగూరు, జూలై 11( పీపుల్స్ డైరీ) : పినపాక నియోజకవర్గంలోని పలు ఏజెన్సీ మండలాల్లో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తూ స్థానికంగా నివాసం ఉండకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఏజెన్సీ అలవెన్స్‌ను కల్పిస్తోందన్నారు. అయితే కొందరు అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించకుండా సమీప పట్టణాల్లో ఉంటూ రోజూ రాకపోకలు చేస్తూనే ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నా యని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు తమ బాధ్యత లను విస్మరించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులు అందుబాటులో లేక పోవడంతో గిరిజనులు, ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని అన్ని శాఖల్లో సమగ్ర విచారణ చేపట్టి, స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారుల వివరాలను వెలుగులోకి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అలవెన్స్ పొందినట్లు తేలితే, సంబంధిత అధికారుల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేయడంతో పాటు శాఖాపరమైన, అవసరమైతే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించి స్పష్టమైన చర్యలు ప్రకటించా లని, లేనిపక్షంలో ప్రజా సంఘాలు, గిరి జన సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించి బీఎల్ఓలు, బీఎల్ఏలకు దిశానిర్దేశం

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూలై 11 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పలు అభివృద్ధి, పరిపాలనా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, అక్కడ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, బీఎల్ఏలతో మాట్లాడి కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు. ఓటరు నమోదు, వివరాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. ప్రతి అర్హులైన ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలని బీఎల్ఓలు, బీఎల్ఏలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, ఇల్లందు పట్టణ అధ్యక్షులు బోళ్ళ సూర్యం, మండల అధ్యక్షులు మండల రామ్ మహేష్, బంకు శీను, ఆజం తదితరులు పాల్గొన్నారు.



# నాగన్న ఆశయ సాధనకు ఉద్యమాలే నిజమైన నివాళి

- ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన విప్లవ యోధుడు
- ఇల్లందులో ఘనంగా సంతాప సభ, భారీ ప్రదర్శన
- నాగన్న చూపిన బాటలో ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని పిలుపు

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూలై 11 (పీపుల్స్ డైరీ) :** అరుణోదయ సాంస్కృతిక సేనాని, వ్యవస్థాపక నాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఏఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

ఇల్లందు కళాశీబస్తీలోని కన్యకాపరమేశ్వరి సత్రంలో నిర్వహించిన నాగన్న సంతాప సభలో మాట్లాడుతూ ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రభుత్వ ఉద్యోగ అవకాశాన్ని సైతం వదులుకుని ఉద్యమ జీవితాన్నే ఎంచుకున్న అరుదైన విప్లవకారుడిగా ఆయనను కొనియాడారు.

రైతులు, కూలీలు, అణగారిన వర్గాల సమస్యలను తన పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం రగిలించిన సాంస్కృతిక యోధుడిగా నాగన్న చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆయన భౌతికంగా దూరమైనా ఆశయాలు, పాటలు, పోరాట స్ఫూర్తి ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

సభకు ముందు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నుంచి మెయిన్‌బజార్, పాత బస్టాండ్, జగదంబ సెంటర్, ఆమ్‌బజార్ మీదుగా సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి నాగన్నకు జోహార్లు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బొగ్గారపు వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ, పీఓడబ్లూ తదితరులు పాల్గొన్నారు.






పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 12 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 126


# వ్యక్తిగత దూషణలే సీఎం రేవంత్ రాజకీయ ఎజెండా

- ఒక్క కన్నుతో చేసిన అభివృద్ధి ఆరు కళ్లతో ఏమి చేశారు
- కేసీఆర్ కృషితోనే సీతారామకు నీళ్లు
- కాంగ్రెస్‌కు క్రెడిట్ లేదన్న పువ్వాడ
- కాళేశ్వరం నీళ్లు వదలకుండా రైతులను నష్టపరుస్తున్నారు
- తెలంగాణ ప్రయోజనాలపై రేవంత్‌కు చిత్తశుద్ధి లేదు: పువ్వాడ





**ఖమ్మం, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండాగా పెట్టుకున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. రోడ్డు ప్రమాదంలో జరిగిన దుర్ఘటన ఘటనలో తన కన్ను కోల్పోతే దానిని కించపరిచేలా గతంలోనూ ఇప్పుడు కూడా సీఎం రేవంత్ కించపరిచారని అన్నారు. హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ నేతలకు ఏ అంగ వైకల్యం అడ్డు వచ్చిందని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఉన్న ఒక్క కన్నుతోనే ఎంత గొప్పగా పని చేసి ఘన విజయాలతో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసన్నారు. మంత్రిగా నేను ఒక్క కంటితో చేసిన పని ఇప్పుడు ఉన్న ముగ్గురు మంత్రులు 6 కళ్లతో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తన మీద సీఎం, మంత్రులకు ఉన్న కక్ష తీర్చుకోవాలని కానీ ప్రజల మీద కాదని విషయ పరిజ్ఞానం లేక ముఖ్యమంత్రి స్థాయి మరిచి కన్ను లేదని పన్ను లేదని దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు కోసం కృషి చేశానని వ్యక్తిగత విమర్శలతో తాత్కాలికంగా సంతృప్తి పడతారు కానీ ఎల్లకాలం ఉండదని ఇచ్చిన హామీలు అమలు చేయక డొంకతిరుగుడు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అన్ని దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసి రైతు భరోసా ను మూడు సీజన్లు ఎగవేశారు దాంతో పాటు 420 హామీల్లో ఏదీ సరిగ్గా అమలు చేయలేదని మీరు విమర్శించిన నా ఒంటి కన్నుతో గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను రక్షించామని చెప్పారు.

ఎల్ నినో ప్రభావం ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కాళేశ్వరంలో నీరు పారుతుందని వాస్తవమని నీరు వదలకుండా రైతులను నిండా ముంచుతున్నారని విమర్శించారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి శ్రీకారం చుడితే నేనే తెచ్చానని మంత్రి తుమ్మల చెప్పుకుంటున్నారని

సీతారామ ప్రాజెక్టు కోసం 9 వేల కోట్లు ఖర్చు చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది పెద్దగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు నెత్తిన చల్లుకుని నీళ్లు కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు కృషి వల్లనే అవి గోదావరిని కృష్ణా నదిలో కలపాలని ఏ నాయకుడు కృషి చేయలేదని కేసీఆర్ ఒక్కరే దానికి శ్రీకారం చుట్టారు అని కొనియాడారు. నీళ్లు దిగువకు పోతుంటే ఏపీలో పట్టిసీమ ద్వారా ఏపీ సీఎం చంద్రబాబు నీళ్లు ఎత్తి పోసుకుంటున్నారని రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల ప్రయోజనాల పట్ల కనీస చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. గతంలో భద్రాచలం వరకు 25 లక్షల క్యూసెక్కుల నీళ్లు వచ్చాయని అప్పుడు కొట్టుకుపోని భద్రాచలం ఇప్పుడు ఎందుకు కొట్టుకుపోతుందని ప్రశ్నించారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే సర్పంచుల ప్రధాన లక్ష్యం

- గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది
- ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసి గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు బాధ్యత వహించాలి
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- సమగ్ర ఓటర్ సర్వే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**గీసుకొండ జూలై 11 (పీపుల్స్ డైరీ)**

గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రతి సర్పంచ్ ప్రధాన లక్ష్యంగా ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కింద సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు గ్రామ ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధిగా లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఐదేళ్ల పదవీకాలంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజల విశ్వాసం, మన్ననలు పొందాలని అన్నారు. గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళిని ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించి, గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులకు తక్కువ నీటితో సాగు చేసే పంటలు, పంటల మార్పిడి విధానం, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలని రేవూరి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఓటర్ ఇంటింటి సర్వే జరుగుతుందని, ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. 7 రకాల వరి వెరైటీలను లో తక్కువ కాలం ,తక్కువ నీటి తో పండించే పంటలను పండించాలన్నారు. ఎ ఒక్క రైతు నష్టపోకుండా చూడవలసిన బాధ్యత మనది. ప్రస్తుత పరిస్థితుల్లో నువ్వులు, కందులు, మినుములు, బంతి పూలు, తదితర పంటలకు వేసి తక్కువ సమయంలో పంట చేతికి వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఉండేందుకు జల శక్తి అభియాన్ ద్వారా గత సంవత్సరం వరంగల్ జిల్లాకు కోటి రూపాయల కేంద్ర ప్రభు త్వం నుండి వచ్చాయని, ఈ సంవత్సరం కూడా వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు సోక్ ఫిట్, ఫామ్ ఫౌండ్, వర్షపు నీటిని నిలువ ఉంచే తది తర వాటిని ఏర్పాటు చేసి భూగర్భ జలాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిపిఓ కల్పన, డి ఆర్ డి ఓ నాగ పద్మజ, సంబంధిత అధికారులు సర్పం చులు పంచాయతీ సెక్రటరీలు ఈ శిక్షణ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి జలసిరి ప్రతిజ్ఞ చేశారు.

## స్వయంకృషి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన టౌన్ సిఐ శ్రీనివాస్




**నర్సంపేట జూలై 11 పీపుల్స్ డైరీ :** నర్సంపేట పట్టణం లోని పోలీస్ స్టేషన్ లో "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో ఎఫ్ఎఫ్ఎం సాంఘీక సేవా సంస్థ సహకారం తో ముద్రించిన "బాల్య వివాహాలు నిలిపి వేయండి", " బాల్యం అంటే వివాహము కాదు - బాల్యం అంటే పాఠశాల", "బాలికలకు తప్పనిసరిగా సెకండరీ స్థాయి విద్యను అందిద్దాం"అనే వాల్ పోస్టర్స్ ను నర్సంపేట సిఐ ఎం. శ్రీనివాస్ ఆవిష్కరించి ప్రారంభించినారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుచు బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారం అని చిన్న తనం లో జరిపించే బాల్య వివాహాల నిరోధానికి సమాజం లోని ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 18సంవత్సరాలలోపు ఆడపిల్లలకు, 21సంవత్స రాలలోపు మగ పిల్లలకు బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరం అని అలా ఎవరైనా చేస్తే "బాల్య వివాహ నిరోధక చట్టం - 2006" ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయల వరకు జరిమానాలు విధించబడునని హెచ్చరించినారు. ఆడపిల్లలను చక్కగా చదివించి సమానత్వ సమాజ స్థాపనకు తోడ్పాటును అందించాలని కోరినారు. యుక్త వయస్సు పెళ్లి ఈడు వచ్చినంకనే పెళ్లిళ్లు చేయాలని తెలియజేశారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుచు బాల్య వివాహాల వలన ముఖ్యంగా ఆడపిల్లలకు అనారోగ్యాలు, నష్టాలు సంభవించునని తెలిపారు. ఎక్కడ చిన్న తనంలో బాల్య వివాహాలు జరిపించే ప్రయత్నాలు జరిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098 పోలీస్ - 100 టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి బాల్య వివాహాలను నిరోధించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీఐ శ్రీనివాస్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ మోహన్ నాయక్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు సమాజం సమన్వయంతో పనిచేయాలి

చిట్యాల సర్కిల్ ఇన్స్ ఫెక్టర్ డి. మల్లేష్ యాదవ్



**మొగుళ్ళపల్లి జూలై 11( పీపుల్స్ డైరీ ):** మండలంలోని మేదరమెట్ల గ్రామంలో చిట్యాల సర్కిల్ ఇన్స్ ఫెక్టర్ డి. మల్లేష్ యాదవ్ మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. చిట్యాల సీఐ ఆధ్వర్యంలో. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ మొగుళ్ళపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది. మొగుళ్ళపల్లి ఎస్ ఐ. ముప్పు సురేష్ తో పాటు టేకుమట్ల ఎస్ ఐ. అమూల్య, చిట్యాల సర్కిల్ పోలీస్ సిబ్బంది. తెలంగాణ స్పెషల్ పోలీస్ బలగాలు మేదరమెట్ల గ్రామంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. చిట్యాల సర్కిల్ ఇన్స్ ఫెక్టర్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ. యువత మాదక ద్రవ్యాల భారిన పడుతున్నారనే ఆందోళన వ్యక్తమౌతుంది. నిషేధిత మత్తుపదార్థాలు చాప కింద నీరుల గ్రామాల్లో విస్తరిస్తున్నాయి. విద్యార్థుల అమాయకత్వం, ఒత్తిడి, స్నేహితుల ప్రభావాన్ని ఆసరాగా చేసుకున్న డ్రగ్స్ ముఠాలు, విద్యార్థులను డ్రగ్స్ కు అలవాటు చేస్తున్నారని, ఒక్కసారి ప్రయత్నించు ఒత్తిడి తగ్గిస్తుందని, చదువు పై దృష్టి పెరుగుతుందని మాయమాటలు చెప్పి యువతను ఆకర్షించి, ఆ తర్వాత మత్తుకు బానిసలుగా చేస్తున్నారని, యువతే లక్ష్యంగా వల విసురుతున్నారని ఆ మాయలో యువత పడొద్దని మత్తు పదార్థాలు అయినటువంటి గంజాయి, కుకెన్, డ్రగ్స్ బారినపడి అప్పుల పాలై చదువుపై దృష్టి సాధించలేక కుటుంబాలకు దూరమై నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లల్లో వచ్చే మార్పులను గమనించాలని, డ్రగ్స్ అరికట్టెందుకు చిట్యాల సర్కిల్ పరిధిలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని ఇటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేని వాహనాలను పట్టుకుని. వాహనదారులను ఉద్దేశించి. వాహనదారులు తప్పనిసరిగా అనుమతి పత్రాలు కలిగి ఉండాలని రోడ్డు భద్రత నియమాలు తప్పకుండ పాటించాలని సూచనలు చేశారు. తనిఖీలలో మొగుళ్ళపల్లి ఎస్ ఐ. సురేష్ తోపాటు, టేకుమట్ల ఎస్ ఐ. అమూల్య పోలీసులు పాల్గొన్నారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు




**నర్సంపేట జూలై 11 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట నియోజకవర్గం, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... బండి సంజయ్ దేశ, రాష్ట్ర సేవలో, పార్టీ బలోపేతంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలి పారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి, మారుమూల తండాలకి తీసుకెళ్లడంలో ఆయన చూపుతున్న నాయకత్వం యువతకు స్పూర్తిదా యకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపెల్లి నర్సింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్,కుంభం కోమల్ రెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ ఖలీల్, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్,యువ మోర్చా జిల్లా నాయకులు అచ్చ దయాకర్,సూత్రపు సరిత, జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలి

- బడి బాధ్యత పౌరులందరిది!
- విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలి!
- అంగన్వాడి కేంద్రంలో పుచ్చిపోయిన పప్పు నాసిరకం కోడిగుడ్లు పంపిణీ పై సూపర్వైజర్ కు ఫిర్యాదు!
- ప్రజాసంఘాల నేతలు మాదాసి సురేష్, మాదాసి సుదర్శన్, బాగాజీ రజనీకాంత్!
- విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక పఠనం!



**ఆత్మకూర్, జూలై 11(పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ నేతలు మాదాసి సురేష్,దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్,ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు (డిఎస్పి) బాగాజీ రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని నాగయ్యపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను రక్షించే బాధ్యత పౌరులందరు తీసుకొని విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థుల చేత భారత రాజ్యాంగ పీఠికను చదివించారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేసే పప్పు బాలామృతం కోడిగుడ్లను పరిశీలించగా పప్పు పుచ్చిపోయి రంగు మారడంతో పాటు, కోడిగుడ్లు చాలా చిన్నవిగా ఉన్న విషయాన్ని గమనించి ఐసిడిఎస్ సూపర్వైజర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంగన్వాడి కేంద్రం ద్వారా బాలింతలకు,చిన్న పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జినుక సాంబలక్ష్మి అశోక్,మాజీ వార్డు సభ్యులు మాదాసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేందర్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్త ఆనోద,ఆయా భాగ్యలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు మాదాసి బిక్షపతి,డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ కమిటీ నూతన అధ్యక్షునిగా కుమార్ ఎన్నిక



**చిట్యాల, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ పేరెంట్స్ కమిటీని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. నూతన పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన అల్లకొండ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అల్లకొండ కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన స్కూల్ ప్రిన్సిపాల్ పేరెంట్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో ప్రజాప్రభుత్వం విద్యార్థులకు అమలు చేస్తున్న మెరుగైన విద్య మరియు పెంచిన మెస్ చార్జీలు వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సౌకర్యాన్ని కూడా అందించడంలో నా వంతు కృషి చేస్తానని కుమార్ తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు సహకారంతో ఈ స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షుడిగా ఎస్ దేవేందర్ ప్రధాన కార్యదర్శిగా పుల్ల ప్రతాప్ కార్యదర్శిగా కన్నూరి రమేష్ సహాయ కార్యదర్శిగా ఎస్ అశోక్ కోశాధికారిగా పి సతీష్ సభ్యులుగా రాజు మోతె రమేష్ ఆర్షియా తిరుపతి శంకర్ ఎన్నికయ్యారు.

## బీసీ గురుకులాల సెక్రెటరీపై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం

### జిల్లా అధ్యక్షుడు మహేందర్ గౌడ్



**చిట్యాల, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** బీసీ గురుకులాల సెక్రెటరీపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ బిడ్డ బీసీ గురుకులాల సెక్రటరీగా సమర్థవంతంగా విధులను నిర్వహిస్తున్న సైదులు పై కొందరు జీర్ణించుకోలేక కుట్రపూరితంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంజేపీ గురుకులాల సెక్రెటరీ సైదులు స్వయంగా బీసీ గురుకులాల్లో చదివి ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత స్థాయికి చేరుకున్న వ్యక్తి అని అన్నారు. గత మూడేళ్లుగా పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అవినీతి అక్రమాలకు తావు లేకుండా సంస్థ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. పేద విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపులు చేస్తున్న సైదులు పై కొందరు ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. బీసీ ఉద్యోగులను బీసీ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని అసత్య ప్రచారాలు చేస్తున్న అగ్రవర్ణాల కుట్రలను సహించబోమని హెచ్చరించారు. ఇకపై బీసీ కులాల సెక్రెటరీపై కానీ బీసీ ఉద్యోగులపై గానీ నిరాధార ఆరోపణలు చేస్తే బీసీ సంక్షేమ సంఘం ఉద్యమానికి సిద్ధమవుతుందని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

## సభా ఏర్పాట్లను పరిశీలించిన కీర్తిరెడ్డి



**చిట్యాల, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సోమవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా గొర్లవీడు రోడ్డులోని వీఎల్ కన్వెన్షన్ హాల్‌లోని సభా వేదికను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి శనివారం సందర్శించి అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. డాక్టర్ కీర్తి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లాలోని ప్రతి మండలం నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాదరావు జన్నే మొగిలి ఎరుకల గణపతి రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాడికొండ రవికిరణ్ దొంగల రాజేందర్ అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కుమార్ నాయకులు తిరుపతి సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్మోకాన్-2026లో డా.వరికూటి సుబ్బారావుకు గోల్డ్ మెడల్




**ఖమ్మం, జూలై 11 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ పల్మోకాన్--2026లో ఖమ్మం జిల్లా క్షయ నియంత్రణ అధికారి (డీటీసీవో) డా.వరికూటి సుబ్బారావు ప్రతిభ కనబరిచారు. 'డిఫరెన్షియేటెడ్ టీబీ కేర్ మోడల్' అంశంపై ఆయన చేసిన శాస్త్రీయ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన 'డా. కన్వల్‌చందర్ ఒరేషన్ గోల్డ్ మెడల్' అవార్డును ఆయన అందుకున్నారు. క్షయవ్యాధి నియంత్రణలో వినూత్న విధానాలు అమలు చేయడంతో పాటు శాస్త్రీయ పరిశోధనలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. డా.వరికూటి సుబ్బారావు సాధించిన ఈ ఘనత ఖమ్మం జిల్లాకు గర్వకారణమని వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు అభినందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com